భయపడొద్దు.. భవిష్యత్ మనదే..

- బీఆర్‌ఎస్ కార్యకర్తలను వేధించే అధికారులపై ఫిర్యాదు
- ఫిబ్రవరి 3న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి
- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మడెమోని నర్సింహులు

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు

నవాబ్‌పేట, జనవరి 29: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భయప డాల్సిన అవసరం లేదని.. భవి ష్యత్‌అంతా బీఆ ర్‌ఎస్‌దేనని పార్టీ మండలాధ్య క్షుడు మడెమోని నర్సింహులు పేర్కొన్నారు. మండ ల కేంద్రంలో బుధవారం బీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల స మావేశం నిర్వ హిచారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆచరణకు అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయ లేదన్నారు. 26వ తేదీ నుంచి రైతు భరోసా ఇస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తే.. రైతులంతా వారి ఫోన్లు పట్టుకొని కండ్లు కాయలు కాసేలా చూస్తున్నారని, కానీ నేటికీ రైతు బంధు డబ్బులు పడ లేదన్నారు. ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు అధికారులపై తిరగబడ్డారని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ఓడి పోతామనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహిం చడంలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను వేధించే అధికారులపై త్వరలోనే ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేస్తామని, లేదంటే వారిపై ఆందో ళనలు చేపడ తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 3వ తేదీన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్లలో నిర్వహించే మెగారక్తదాన శిబిరానికి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు వివిధ గ్రామాల నుంచి సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు మాట్లా డారు. మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమావేశంలో వాపోయారు. వారిపై ఆందో ళన కార్య క్రమాలు చేప ట్టాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శీనయ్య, నాయకులు నాగిరెడ్డి, ప్రతాప్, చెన్నయ్య, సంతోష్‌రెడ్డి, కృష్ణయ్య, చందర్‌నాయక్, తాహెర్, సత్యం, యాదయ్యాయాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- కలెక్టర్ విజయేందిరబోయి, సివిల్ జడ్జి ఇందిరాదేవి, ఎస్పీ జానకి
- జిల్లాకేంద్రంలో పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

మహబూ బ్‌నగర్ , జనవరి 29: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లం ఘించడంతోనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అందరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించి వాహనాలు నడపడం అలవాటు చేసుకోవాలని, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీసులు బైక్‌పై హెల్మెట్ ధరించి నిర్వహించిన అవగాహన ర్యాలీని డీటీసీ కిషన్, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా దేవి ముఖ్యఅ తిథులుగా హాజరై జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్య క్రమాలు ఎంతో అవసరమన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడంతోనే అతిగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా దేవి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు అధికార యంత్రాంగం కలిసి పనిచేయాలని, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ.. ఈ బైక్ ర్యాలీ యువతకు ట్రాఫిక్ నిబంధనలై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యంగా నిర్వ హిచినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల పాటిం చడం తప్పనిసరని, ప్రమాదాలను నివారించేందకు బాధ్యతా యుత మైన రైడింగ్ అలవర్చుకోవాలన్నారు. సుర క్షిత ప్రయాణం మన కుటుంబం, సమాజానికి మేలు కలి గించే అంశమన్నారు. బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఏఎస్పీ రాములు, ట్రాఫిక్ డీఎస్పీ సుదర్శన్, ట్రాఫిక్ సీఐ భగవం తరెడ్డి, సీఐ అప్పయ్య, సీఐ శ్రీనివాస్, ఎంవీఐ రఘుకుమార్, ఆర్‌ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

హెల్మెట్ ఉంటేనే ఆఫీసుల్లోకి..

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 29: రోడ్డు ప్రమాదాల నివారణ, నియంత్ర ణలో భాగంగా ఫిబ్రవరి 1నుంచి ప్రభుత్వ కార్యాల యాలు, కలెక్ట రేట్‌లోకి వచ్చే ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, లేదంటే వారికి కార్యాలయంలోకి అనుమ తించేది లేదని కలెక్టర్ విజయేందిరబోయి స్పష్టం చేశారు. బుధవారం కలెక్ట రేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో రోడ్డు భద్రతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం లో మాట్లాడారు. జిల్లాలో ప్ర మాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతా లు ముఖ్యం గా ఎన్ హెచ్-44పై పెద్దాయిపల్లి, రాజా పూర్, రం గా రెడ్డి గూడెం, మన్నూర్‌దాబా, అడ్డాకుల హాచరీ తదితర ప్రాంతాల్లో వా హనాల వేగం తగ్గించి ప్రమాదాల నివార ణకు లైటింగ్, రంబుల్ స్ట్రిప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి 5లోగా పనులు పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను ఆదేశించారు. ముది రెడ్డిపల్లి నుంచి సెజ్‌కు వెళ్లే సర్వీస్ రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. కేతేపల్లి వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. బాలానగర్ అండర్ వెహి కల్ పాస్ వద్ద పనులు జరు గుతున్నం దున వాహనదారులకు రోడ్డు డైవర్షన్ తెలిసేలా సెక్యూరిటీని రెండువైపులా హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ హెచ్-67పై వేగ నియంత్ర ణకు ఏర్పాటు చేసిన రంబుల్ స్ట్రిప్‌లు సైజు తగ్గిన వాటిని పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చర్యలు తీసు కోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ 2023 సంవత్సరంలో కంటే 2024లో ప్రమాదాలు పెరిగాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్ రావు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా రవా ణాశాఖ కమిషనర్ కిషన్, ఆర్టీసీ, ఎన్ హెచ్ ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ, మున్సిపల్, పంచాయ తీరాజ్, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి, చిత్రంలో ఎస్పీ, డీటీసీ

బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జడ్జి, డీటీసీ

రోడ్డుభద్రతా నియమాలపై అవగాహన

నారాయ ణపేట రూరల్, జనవరి 29: విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి ఇంటికి వెళ్లేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని పేట ఆర్డీవో మేఘూగాంధీ, రూరల్ ఎస్సై రాముడు సూచించారు. బుధవారం పేట మండలంలోని కొల్లంపల్లిలోని ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగ హన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, బ్లూ కోట్స్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణపేటలో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు

వేధింపులకు గురైతే సమాచారం చేయాలి

నారాయణపేట, జనవరి 29: విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మరాదని, అపరిచిత వ్యక్తులు వేధింపులకు గురి చేస్తే పోలీసులు, టీచర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ శివ శంకర్, ఎస్సై వెంక టేశ్వర్లు తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పట్ట ణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, మహి ళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

బహుమతి ప్రదానం చేస్తున్న వీసీ శ్రీనివాస్

- పీయూ వీసీ శ్రీనివాస్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 29: విద్యార్థులు చెడు వ్యవసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని పాలమూరు యూనివర్సిటీ వీసీ జీఎన్.శ్రీనివాస్ అన్నా రు. అఖిల భార తీయ విద్యార్థి పరిషత్ పాల మూరు యూనివర్సిటీ శాఖ ఖేలో ఉత్సవ్ 2025 క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవాన్ని బుధవారం యూనివర్సిటీ లైబ్రరీ ఆడి టోరియంలో నిర్వ హిచారు. కార్య క్రమానికి వీసీ ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలు శారీరక, మాన సిక ఉల్లా సాన్ని కలిగిస్తాయన్నారు. ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడవాలన్నారు. ఖేలో ఉత్సవ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. ఏబీవీపీ రాష్ట్ర నాయకులు సాయిప్ర సాద్‌రావు, ఆల్ యూనివర్సిటీ కోక న్వీనర్ కృష్ణకుమార్, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యురాలు సౌమ్య, రాష్ట్రకార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, సంగీత, యూనివర్సిటీ అధ్యక్షుడు నగేశ్, కార్యదర్శి రవితేజ, శివకుమార్, నందిని, కల్యాణి, విష్ణువర్ధన్, సాయికుమార్, రవికుమార్, కృష్ణ, విజయ్, శ్రీకాంత్, ఆదిత్య ఓంప్రకాశ్, మహిపాల్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించకుంటే సమ్మెకెళ్తాం

దేవరకద్ర, జనవరి 29: ఉపాధి హామీ ఉద్యో గులకు పెండింగ్ వేతానాలు చెల్లిం చకుంటే సమ్మెకు వెళ్తామని వస్తుందని దేవరకద్ర ఏపీవో వెంకటేశ్ పేర్కొన్నారు. ఈ విషయమై బుధ వారం ఎంపీడీవో శ్రీనివా స్‌రావు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉద్యో గులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజ రైనట్లు పేర్కొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లా డారు. మూడు నెలల నుంచి వేతనాలు చెల్లింకక పోవడంతో కుటుంబ పోషణ భారమ వుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్య క్రమంలో టీఏ సంజీవ, కృష్ణయ్య, దశర థరాజ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, జనవరి 29 : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవి ష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి నియోజకవర్గాన్ని అగ్రపథంలో నిలపాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, మణెమ్మ, యజ్ఞేశ్వర్ రెడ్డి, లింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్, కృష్ణలో..

మాగ నూర్, జనవరి 29 : మాగనూర్, కృష్ణ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ మెటీరియల్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఎంఈవో నిజాముద్దీన్ ఎమ్మెల్యేకు పలు సమస్యలు నివేదించారు. విద్యావలంటీర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఎంఈవోలు అనిల్‌గౌడ్, నిజామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూరులో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

'పది'లో ప్రథమ స్థానంలో నిలపాలి

- ఏఎంవో శ్రీనివాస్

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 29: పదో తరగతి ఫలితాల్లో పాల మూరును ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రతిఒక్కరూ కృషిచే యాలని అ కాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ సూచించారు. బుధవా రం మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని బోయపల్లి జెడ్పీ హెచ్ ఎస్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఎల్‌ఐపీ ప్రకారం బేస్‌లైన్ టెస్ట్ వివరాలన్నీ విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈసారి పదో తరగతి విద్యార్థులకు గ్రే డింగ్ విధానం తీసి మార్కు ల విధానాన్ని ప్రవేశ పెట్టినందున ఈ సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేయాలన్నారు. ప్రతినెలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయ ల సమావే శంలో విద్యార్థులకు బోధిస్తున్న అంశాలు, విద్యా ప్రమాణాలు, ప్రతి భా పా టవా లు వివరించా లన్నారు. కార్యక్రమం లో కాంప్లెక్స్ జీహె చ్‌ఎం కవిత, ఆర్పీ లింగ స్వామి, సీఆర్‌పీ శ్రీనివాస్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

హాజరు వివరాలు పరిశీలిస్తున్న ఏఎంవో శ్రీనివాస్

రేపు బహిరంగ ప్రజాసమీక్ష సమావేశం

నారాయణపేట రూరల్, జనవరి 29: పేట మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల 14వ విడుత సామాజిక తనిఖీ గ్రామసభలు ఈనెల 23 నుంచి ప్రారంభమై నేటితో ముగియనున్నాయని ఎంపీడీవో సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా 31న ఉదయం 10గంటలకు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బహిరంగ ప్రజాసమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రజలు, కూలీలు, అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

భూత్పూర్ బల్దియాను అభివృద్ధి చేస్తా

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 29: భూత్పూర్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేం దుకు నా వంతు కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపాలిటీ పని తీరుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదేండ్ల కిందట ఏర్పడిన మున్సిపాలిటీ ఇదన్నారు. టీడీఎస్ నిధులు రూ.3.98 కోట్లు, ముడా ద్వారా రూ.76లక్షలు మంజూ రైనట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలో దాదాపు రూ.10కోట్లతో రోడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మద్దిగట్ల స్టేజీ నుంచి వెల్కిచర్ల వరకు రూ.3.58కోట్లు మంజూ రైనట్లు తెలిపారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ రోడ్డు నుంచి చౌలతండా మీదుగా కరివెనకు రూ.4.50కోట్లు, తాటికొండ నుంచి గాజులపేట వరకు రూ.65లక్షలతో రోడ్డును మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎస్‌డీఎఫ్ రూ.76ల క్షలు మంజూ రైనట్లు తెలిపారు. మున్సిపాలిటీ, మండలాన్ని పారదర్శకంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ 590వి ద్యుత్ లైట్లు మంజూ రైనట్లు తెలిపారు. మున్సిపాలిటీకి కమ్యూనిటీ హాల్స్‌ను విరివిగా మంజూరు చేయిస్తానని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా ఐదు వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు స్థల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. పెండిం గ్‌లో ఉన్న పాలమూరు-రంగారెడ్డి పనులను త్వరలోనే పూర్తిచే స్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎంపీడీవో ప్రభాకరాచారి, తాసీల్దార్ రెహమాన్, కమిషనర్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్, విజయ్, గోవర్ధన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదవాలి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జనవరి 29: పాఠశాల విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఏకాగ్రతతో చదివితే సుల భంగా ఉత్తీర్ణతను సాధించవచ్చని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం సీసీకుంట మండల కేంద్రంలో విద్యాక మిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వ హిచిన ప్రేరణ తరగ తులకు ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లా డారు. ప్రణా ళికా బద్ధంగా చదివి మంచిమార్కులతో ఉత్తీర్ణతను సాధించి తల్లితండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు కోజెంట్ పరిశ్రమ సహకారంతో సైకిళ్లను అందజేయనున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగునీళ్లు లేవని ఎమ్మెల్యేకు రైతుల వినతి

మూసా పేట, జనవరి 29: మండలంలోని నిజాలాపూర్ గ్రామస్తులు కేఎల్‌ఐ నుంచి వచ్చే సాగునీరు రావడం లేదని బుధవారం భూత్పూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ.. నిజా లాపూర్ కాకుండా కేఎల్‌ఐ నుంచి అన్ని గ్రామాలకు సాగునీరందేలా చూడాలని చెప్పినట్లు రైతులు తెలిపారు. కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ సీజీ గోవర్ధన్, రాంచందర్, రవీందర్, శ్రీనివా స్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. B.Madhavi W/o B.Chenna keshava, aged 31 years, Occ: House hold, R/o H.No. 3-54, Venkateshwara Colony, Jadcherla town, Mahabubnagar .. **Applicant / Borrower / Property holder,** B.Chennake shavulu S/o Balanagar Ashaiah, aged 30 years, Occ: Govt. Employee R/o H.No. 3-37, Venkateshwara Colony, Jadcherla town, Mahabubnagar Dist., **Co-Applicant** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయ గలరు.లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర ములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.26-3-51, an extent 115.55 Sq. yards (96.59 Sq.fts) RCC roff plinth area 167.89 Sq.fts., Ward no.26, Block no.3, situated within the limits of Jadcherla town, Mahabubnagar Dist. **Bounded by: East:** House of D.Mohan Babu, **West:** House of B.Sailu, **North:** House of Kistaram Mangamma, **South:** CC Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vadde Siddaiah S/o Balappa, aged 45 years, Occ: Coolie, R/o H.No. C-530, Ponnakal Village, Addakal Mandal, Mahabubnagar.. **Applicant / Borrower / Property holder,** V.Balakrishna S/o Vadde Siddaiah, aged 22 years, Occ: Coolie, R/o H.No.C-530, Ponnakal Village, Addakal Mandal, Mahabubnagar Dist., **Co-Applicant** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయ గలరు.లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర ములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.60, an extent 127.50 Sq.yards, in Sy.no.52 situated within the limits of Ponnakal Village, Addakal Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Plot No.61, **West:** 25 ft. Road, **North:** Land of Subbash Reddy, **South:** 25ft. Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పురపాలికల్లో అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి

- మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి శివేంద్రప్రతాప్

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 29: మున్సిపాలిటీల్లో రహదారులపై ఆక్రమణలు, అనధికార కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శివేంద్రప్రతాప్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో మహబూ బ్‌నగర్, జడ్చర్ల, భూత్పూరు మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫుట్‌పా త్‌లు ఆక్ర మించిన వారు వెంటనే స్వచ్ఛందంగా వెనక్కి తీసు కోవాలని లేదంటే మున్సిపల్ కార్పొరేషన్ నుంచి తీసివే స్తామని హెచ్చరించారు. రోడ్డుకు ఇరు వైపులా ఆక్రమ ణలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆస్తిపన్ను వేగవంతం చేయాలన్నారు. వార్డు అధికారులు వారి పరిధిలో అనధికారిక కట్టడాలను గుర్తించి టౌన్ ప్లానింగ్ విభాగానికి రిపోర్టు చేయాలన్నారు. పాల మూరు కార్పొరేషన్ బోర్డును అందరికీ కనబడేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి

దేవరకద్ర, జనవరి 29: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఉపా ధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రతి తరగతి గదిని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల మరుగుదొడ్లు నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వ హిచాలని సూచించారు. పాఠశాల కాంపౌండ్ నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే తాగునీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజూ ఉపాధ్యాయులు ప్రార్థన సమయం కంటే ముందే పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో బాలరం, ఆరైశర త్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

చెన్నయ్య (ఫైల్)

మూసాపేట(అ డ్డాకుల), జనవరి 29: ఉరేసు కొని ఓ యు వకుడు మృతి చెందిన ఘటన అడ్డాకుల మండలంలోని రాచాల అను బంధ గ్రామ మైన నాగాయపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చెన్నయ్య(24) కూలీ పనులు చేస్తూ తల్లితోనే ఉంటున్నాడు. మంగళవారం రాత్రి ఇద్దరూ భోజనం చేసిన తర్వాత నిద్రించారు. ఉదయం తల్లి లేచేసరికి కూమారుడు ఉరేసు కొని ఉండడం చూసి గుండెలు అవిసేలా రోధించింది. రోధనలు చూసి చుట్టుపక్కల వాళ్లు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చేరు కొని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. మృతుడికి తల్లి తో పాటు తమ్ముడు ఉన్నట్లు తెలిపారు. చెన్నయ్య మృతికి కారణాలు తెలి యాల్సి ఉందని తెలిపారు.

కోళ్ల పందెం స్థావరంపై దాడి

మక్తల్, జనవరి 29 : కోళ్ల పందెం ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పలు వురిని అదుపులోకి తీసుకున్నట్లు మక్తల్ రెండో ఎస్సై ఆచారి తెలిపారు. బుధవారం గుడిగండ్ల గ్రామ శివారులో కోడి పందెం ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో దాడులు నిర్వహించి రాయిచూర్‌కు చెందిన చందు మక్తల్‌కు చెందిన హమీద్, అంజిని అదుపులోకి తీసుకొని మూడు పుంజులు, రూ.10వేల నగదు, 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరి గిందన్నారు. మరికొందరు పరారీలో ఉన్నారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట) జనవరి 29: మరికల్ మండలం కార్కొండ శివారులోని ఊక చెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 5ట్రాక్టర్లు, ఒక మినీ టిప్పర్‌తో ఇసుకను మరికల్‌కు తరలిస్తుండగా చింతకుంట పోలీసులు బండర్‌పల్లి చౌర స్తాలో పట్టుకున్నారు. ట్రాక్టర్‌లు, టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్లతోపాటు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, KHAJA AZLANUDDIN MOHAMMED S/o KHAJA MAZHARUDDIN MOHAMMED, R/o 11-137, Station Road, Kothakota Village and Mandal, PO: Kothakota, Dist: Wanaparthy, Telangana - 509381, have changed my name from KHAJA AZLANUDDIN MOHAMMED to MOHAMMED AZLAAN vide affidavit dated 27-01-2025 before Markeddy Rajesh Reddy, Advocate & Notary, Bandlaguda, R.R. District.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

శిశుగృహ చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు

మహబూ బ్‌నగర్, జనవరి 29: తల్లిదండ్రులు వది లేసిన ఆ చిన్నారులకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలనా పాలనా చూస్తున్న చిన్నారులకు జబ్బు చేస్తే పెద్దాసుపత్రికి వెళ్లే పరిస్థితి ఉండేది. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశాల మేరకు బుధవారం జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ సంపత్‌కుమార్‌సింగ్, పీడీ యాట్రిక్ హెచ్‌వోడీ సురేశ్‌కుమార్ ఆకస్మికంగా మెట్టుగడ్డలోని శిశు గృహను సందర్శించారు. శిశుగృహలో ఉన్న 30మంది అనాథ చిన్నారుల ఆరోగ్య పరిస్థి తిని పరి శీలించారు. ఎంత మంది ఆయాలు ఉన్నారని, వైద్యసేవలు ఎలా అందిస్తున్నారని, చిన్నారులకు ఎంత మంది డాక్టర్లు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఒకేఒక స్టాఫ్ నర్సు ఉన్నారని తెలుసుకున్నారు. చిన్నారులకు జబ్బు చేస్తే దవా ఖానలో వైద్యసేవలు అందిస్తున్నారని, ఎప్ప టికప్పుడు నమోదు చేస్తున్నారని పరిశీలించారు. వారి వైద్య సేవలు , సంరక్షణ కోసం ఓ డాక్టర్‌ను ప్రత్యామ్నాయంగా రోజు తప్పి రోజు ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. చిన్నారుల కావాల్సిన వస తులు గురించి శిశుగృహ మేనేజర్ గణేశ్ తెలిపారు. వారివెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


శిశుగృహను సందర్శించిన వైద్యసిబ్బంది

అర్ధరాత్రి ఆటోను తగలబెట్టిన దుండగులు

మహబూ బ్‌నగర్, జనవరి 14: ఇంటి ముందు నిలి పిన ఆటోను గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి నిప్పు పెట్టిన ఘటన జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడిలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసున్నది. బాధితుడు వెంకటేశ్ కథనం ప్రకారం.. పట్ట ణంలోని కుమ్మరవాడిలో నివాసముంటున్న వెంకటేశ్ రోజూ మాదిరిగానే మంగ ళవారం తన ఆటోను తన ఇంటి ముందు పార్కింగ్ చేసి వెళ్లాడు. బుధ వారం తెల్లవారు జామున లేచి చూసేసరిగి ఆటో పూర్తిగా తగల బడి ఉందని, ఆటోను దుండ గులు పెట్రోల్ పోసి నిప్పటించారు. దీంతో పాటు పక్కనే ఉన్న ఇంటికి కూడా నిప్పు పెట్టడంతో ఇల్లు పాక్షికంగా దగ్ధమవడంతోపాటు బోర్ మోటార్‌కు నిప్పు పెట్టారని తెలిపారు. ఈ మేరకు బాధితులు వన్ టౌన్ పోలీస్‌స్టే షన్‌కు చేరు కొని ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడికి రూ.లక్షా యాభైవేల నష్టం చేకూరిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

పూర్తిగా కాలిపోయిన ఆటో